నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

విశాలాంధ్ర - కవిటి : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించిచాలని ఎలాంటి తప్పులు జరిగినా వేటు తప్పదని కలెక్టర్ మనజీర్ జిలానీ అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంను సందర్శించి అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్వో సుదర్శన దొర తహసీల్దార్ మర్రి లక్ష్మీ, ఎంపీడీవో శ్రీనివాస రెడ్డి, ఈవోపిఆర్డి శివాజీ పాణిగ్రహి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

భావితరాల భవిష్యత్తు చంద్రన్నతోనే

- సైకిల్కు ఓటు వేయండి.. చంద్రన్న సుపరిపాలన పొందండి

- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : భావితరాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలంటే చంద్రబాబును ఏపీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడులు ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని కిత్తయ్యపేట, యండపేట, సోమనాధపురం, కొండపేట, పట్టుపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టుపురం గ్రామంలో వీరు మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ అధికారం లోకి వస్తేనే అభివృద్ధి సాధ్యం అన్నారు. రాష్ట్రంలో నడవాలంటే టిడిపి అధికా రంలోకి రావాలన్నారు. అభివృద్ధిలో మన రాష్ట్రం ఇప్పటికే 50 ఏళ్లు వెనక్కి పోయిందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే చదువుకునే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలోకి ఏటా రూ.15వేలు తల్లికి వందనం పేరుతో జమ చేస్తామన్నారు. 19 సంవత్సరాలు నిండి 60 సంవత్సరాలు ఉన్న మహిళలకు ఆడబిడ్డ నిధి కింద ఏటా 18వేలు జమ చేస్తామన్నారు . అదేవిధంగా 50 సంవత్సరాలు నిండిన బీసీ వర్గాలకు ప్రతినెలా పింఛన్ రూ. 4 వేల రూపాయలు ఇస్తామన్నారు. అన్నదాతను ఆదుకునేందుకు ఏటా ప్రతి రైతుకు రూ. 20వేలు పంట పెట్టు బడి కింద సాయం అందజేస్తామన్నారు. ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి కింద అందజే స్తామన్నారు. ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేసి ఆ కుటుంబాన్ని ఆదు కుంటా మన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని కోరారు. ఈ ఎన్నికలు ఎంతో కీలక మని ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేసి టీడీపీని అధికారంలోకి తీసు కొచ్చేలా సైనికుల్లా పనిచేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మండల నాయ కులు కింజరాపు హరివరప్రసాద్, వెల మల విజయలక్ష్మి, కామేశ్వరరావు, కర్రి అప్పారావు, మెండ దాసు నాయుడు, దేవాది సింహాద్రమ్మ, జనసేన నాయకులు పల్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

డా.బిఆర్ ఏయూ విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : కేంద్ర యువజన, క్రీడా వ్యవహారాల శాఖ నిర్వహించిన జాతీయ యువ పార్లమెంట్ ఫెస్టివల్- 2024 లో పాల్గొని డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వ విద్యాలయం విద్యార్థిని ప్రతిభ కనపరిచింది. ఆయా జిల్లాల యువతకు వేర్వేరుగా ఇటీవల ఆన్లైన్ లో పలు పోటీలను ఈ ఫెస్టివల్ లో భాగంగా నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లాకు, స్థానిక నెహ్రూ యువ కేంద్రం ఈ పోటీలకు పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించింది. వక్తృత్వ పోటీల కేటగిరిలో సుమారు అరవై మంది విద్యార్థులు ప్రసంగించగా డా. బిఆర్ ఏయూకు చెందిన కంప్యూటర్ సైన్స్ విభాగపు ఆఖరి సంవత్సరం విద్యార్థిని బమ్మిడి రంజని ప్రథమ సానం సంపాదించింది. రంజని మాట్లాడిన "మేకింగ్ ఇండియా - గ్లోబల్ లీడర్" అనే అంశాన్ని మొదటి బహుమతికి ఎంపిక చేశారు. రంజని కనపరిచిన ప్రతిభకు డా.బీఆర్ఏయూ వైస్ - ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్. రజని బుధవారం అభినందించారు. కాగా ఈ ఏడాది ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ ఫెరేడ్ లో కూడా రంజని, ఆంధ్ర ప్రదేశ్ తరుపున పాల్గొంది. జిల్లాలోని నందిగామ మండలంకు చెందిన ఆనందపురం గ్రామం రంజిని స్వస్థలం.

కళ్ళను జాగ్రత్తగా కాపాడుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జునైద్ అహ్మద్ మౌలానా

- ఐ ఎక్స్ ప్రెస్ సంస్థ ఆధ్వర్యంలో న్యాయవాదులకు ఉచిత కంటి పరీక్షలు

విశాలాంధ్ర - అరసవల్లి : శరీరంలోని ముఖ్యమైన అవయవాల్లో కళ్ళు ఒకటని, కళ్ళను ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా కాపాడుకోవాలని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. జిల్లా బార్ అసోసియేషన్ నూతన భవనంలో ఐ ఎక్స్ ప్రెస్ సంస్థ ఆధ్వర్యంలో న్యాయవాదులకు ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంలోని ఇంద్రియాలన్నిటిలోనూ నయనాలు ఎంతో ప్రధానమైనవని వివరించారు. నేటి ఆధునిక యుగంలో టీవీలు స్మార్ట్ ఫోన్లు వంటివి అధికంగా ఉపయోగించడం వలన కంటిలో శుక్లాలు దెబ్బతింటున్నాయన్నారు. చిన్నారులను సాధ్యమైనంతవరకు స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉంచాలని చెప్పారు. కంటి సమస్యలు వచ్చిన వెంటనే సొంత వైద్యం చేయకుండా వైద్యులను సంప్రదించి తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. న్యాయవాదులకు దినేష్ కంటి ఆసుపత్రి నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ దినేష్ పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో జిల్లా బార్ అసోసియేషన్ ఆపధర్మ అధ్యక్షులు, న్యాయశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎన్ని సూర్యారావు, న్యాయవాదులు కద్దాల శ్యాంసుందరరావు, గొంటి చంద్ర మౌళి, చౌదరి లక్ష్మణరావు, గేదెల ఇందిరా ప్రసాద్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్, పాడి సీతంనాయుడు, అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బెజ్జిపురపు ఫల్గుణ రావు, జల్లు తిరుపతిరావు, పాలిశెట్టి మల్లిబాబు, వినియోగదారుల హక్కుల సంఘం జిల్లా సెక్రెటరీ నిహార్ నాయుడు, ఐ ఎక్స్ప్రెస్ సంస్థ మేనేజర్లు మజ్జి సుమన్, లక్ష్మణరావు, మజ్జి స్వాతి, సాయికుమార్ వెంకటేష్ జయరాం తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిభందనలు ఉల్లంఘనపై కేసు నమోదు

విశాలాంధ్ర - పొందూరు : మండలం తోలాపి గ్రామంలో ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత ఆత్మీయసభ పేరుతో రాజకీయసభ నిర్వహణపై కేసు నమోదుచేసినట్లు ఎస్ ఐ రవికుమార్ తెలిపారు. ఈ నెల 17 న కాళింగ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరిం చిన దుంపల రామారావు (లక్ష్మణరావు) సన్మానం పేరుతో ఆత్మీయసభను గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు పాల్గొని రాజకీయప్రసంగాలు చేసారు. తన అనుమతి లేకుండా సభ నిర్మ హించారంటూ పాఠశాల హెచ్ఎం ఎన్నికల అధికారులకు ఇచ్చిన పిర్యాదుమేరకు ఎన్నికల అధికారి, ఎంపీడీవో సీహెచ్ సూర్యనారాయణ నిభంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించి ఇచ్చిన పిర్యాదుమేరకు కాళింగకార్పొరేషన్ చైర్మన్ పై కేసు నమోదు చేశారు.

ఉషారాణి మృతి తీరని లోటు

- ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : గ్రేడ్-1 హాస్టల్ వెల్ఫేర్ అధికారిణి వాన ఉషారాణి మతి ఆమె కుటుంబానికి తీరని లోటని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాలకపాటి రఘువర్మ అన్నారు. నగరంలోని పాతశ్రీకాకుళంలోని ఆమె స్వగహం వద్ద నిర్వహించిన సంతాప సభలో ఎమ్మెల్సీ రఘువర్మ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘువర్మ మాట్లాడుతూ ఉషారాణి సమాజంలో బాధాతప్త హదయాలను ఆదుకున్న గొప్ప మహిళామూర్తి ఉషారాణి అన్నారు. మూడు దశాబ్దాలుగా బడుగు, బలహీనవర్గ బాలికల భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉషారాణి ఎంతో కషి చేశారని వివరించారు. విద్యార్థుల్లో చైతన్యం మనసు నుంచి రావాలని ఆడంబరాల నుంచి కాదని నమ్మే సిద్ధాంతం ఆమెదని చెప్పారు. ఉషారాణి ఆశయలను సాధించే దిశగా కుటుంబ సభ్యులు ముందుకు సాగాలని, ఆమె ఆశయం ఎంతో మందికి ప్రేరణ కావాలని ఆకాంక్షించారు. సీనియర్ న్యాయవాది వాన కష్ణచంద్ మాట్లాడుతూ ఉషారాణి మరణం తూర్పుకాపు సంఘానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో శిష్టకరణ సంఘం నాయకులు పోలుమహంతి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ డివిజన్‌లోని పేదల మహిళల వివాహాలకు ఆర్థిక సహాయంతో పాటు ఉచిత అన్నదాన కార్యక్రమాలు ఉషారాణి నిర్వహించేవారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉషారాణి భర్త వాన రామజోగినాయుడు, బీసీ ఉద్యమ నాయకుడు రౌతు గోపీ, ఆమదాలవలస నియోజక వర్గం ఇండిపెండెంట్ అభ్యర్థి లోలుగు వెంకట రాజశేఖర్ ఆదిత్య వాకర్స్‌క్లబ్ జి. రాజగోపాలనాయుడు, శ్రీకాకుళం జిల్లాఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు శాసపు జోగినాయుడు, మహిళా న్యాయవాది ఎస్. గౌరిస్వరమ్మ, లంక బావాజీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

దువ్వాడ సమక్షంలో టీడీపీ నుంచి వైసీపీలో చేరిక

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలంలోని నీలంపేట పంచాయతీ నీలంపేట, సోమనాథపురం గ్రామాలకు చెందిన పలువురు టీడీపీ నాయకులు బుధవారం ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ దువ్వాడ శ్రీనివాస్ సమక్షంలో టిడిపిని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి దువ్వాడ శ్రీనివాస్, స్థానిక ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావులు పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకాలను మెచ్చి పార్టీలో చేరామన్నారు. పార్టీలో చేరినవారిలో బొట్ట చిన్నప్పుడు, పిట్ట. అప్పయ్య, పళ్ళ. రాజారావు, బుర్లీ. సూర్యనారాయణ, కొల్లి. రాము, బొట్ట. అప్పలరాజు, బొమ్మాళి. తవిటయ్య, కొర్రాయి. చిన్నారావు, వంజరాపు. సన్యాసి రావు, మసాభక్తుల. వేణు గోపాల రావు, కొర్రాయి. రమణ, బొట్ట. కృష్ణ, బొడ్డాపు. చిన్నారావు, తులా దేవడు, నిరిగిరి బాల, గుమ్మడి. రామస్వామి, గుమ్ముడి. అప్పలస్వామి వీరితో పాటు సుమారుగా 100 కుటుంబాలు పార్టీలో చేరాయి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజ్, మండల వైస్ ఎంపీపీ దుక్క రోజారామక్రిష్ణ, విఫ్ బొడ్డు అప్పన్న, సంబంధిత పంచాయతీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్.వి.ఆర్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య అవగాహన

విశాలాంధ్ర - నరసన్నపేట : మండ లంలో సత్యవరం గ్రామంలో బుధ వారం ఎల్.వి.ఆర్ డిగ్రీ కళా శాలకు చెందిన విద్యా ర్థులు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్.ఎస్.ఎస్ శిబిరంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన విద్యార్థులు గ్రామంలోని మురికి కాలువలు, చెత్త కుప్పలు పరిశుభ్రం చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్, ఎం.ప్రసాదరావు మాట్లాడుతూ ఓ.డి.ఎఫ్ ప్రోగ్రాం గురించి వాలంటీర్లకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామమంతా వాలంటీర్లతో ర్యాలీ నిర్వహించి, మానవ హారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో పివో, పాగోటి మోహనరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

12 నెలల చిన్నారికి ఎస్డీపీ అందించిన సుప్రజ రౌతు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : పది మంది ప్రాణాలు కాపాడటమే నా ధ్యేయమని ఇప్పటివరకు నలభై ఏడు సార్లు రక్తదానం చేసిన సుప్రజ రౌత్ బుధవారం ఇండియన్ రెడ్ క్రాస్ శ్రీకాకుళం శాఖ కార్యాలయంలో అన్నారు. స్థానిక ఏ-వన్ వైద్యశాలలో 12 నెలల చిన్నారికు అత్యవసరంగా ఓ పాజిటివ్ సింగల్ డోనర్ ప్లేటిలెట్స్ అవసర మవ్వగా, విషయం తెలుసుకున్న మదర్స్ లవ్ ఫౌండర్ ప్రెసిడెంట్ సుప్రజ తన అమూల్యమైన ఎస్డీపీ దానంతో చిన్నారి ప్రాణాలు కాపాడింది. ఇప్పటి వరకు తన రక్తాన్ని నలభై ఆరుసార్లు చిందించి ఎంతో మంది ప్రాణాలు కాపాడటంలో తనవంతు పాత్ర పోషించి అందరికీ స్ఫూర్తిగా నిలిచింది. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్ మోహన్ రావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందించి గౌరవ సత్కారాన్ని అందించారు. సుప్రజ మాట్లాడుతూ సమాజానికి నా వంతు సాయం అందిస్తానని, అపోహలు వీడి యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని, నాకు సహకరిస్తున్న ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ బ్లడ్ బ్యాంకు మేనేజర్ కొంతం సునీల్, రెడ్ క్రాస్ జీవితకాల సభ్యులు చిన్మయ రావు, సామాజిక సేవకులు ఉర్లం. శివతేజ, రెడ్ క్రాస్ వైద్యులు డా. జీఆర్. శ్రీకాంత్, ఆయిషా బేగం, గుణాకర్, అనంతపల్లి నర్సింగరావు, ప్రతినిధులు బి.సతీష్, సభ్యులు నంది. ఉమా శంకర్, పవన్ కుమార్, జగదీష్, ఐ టెక్నీషియన్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా పని చేసి పార్టీని బలోపేతం చేయాలి

- రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు

- కతజ్ఞతలు తెలిసిన శ్రీకాకుళం ఎస్సీ సెల్ విభాగం ప్రతినిధులు

విశాలాంధ్ర - అరసవల్లి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బాధ్యతగా పని చేసి వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని నూతనంగా ఏర్పాటైన నగర ఎస్సీ సెల్ విభాగం ప్రతినిధులకు రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు సూచించారు. పెద పాడులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు పొన్నాడ రుషి ఆధ్వర్యంలో మంత్రి ధర్మాన ప్రసాదరావును కలుసుకొని బుధవారం కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మాన ప్రసాదరావు అందరికీ శుభాకాంక్షలు చెప్పారు. పార్టీ కోసం నిస్వార్థంగా పని చేసిన వారికి పదవులు వరిస్తాయని, ప్రజా సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలని చెప్పారు. అనంతరం ఎస్సీ సెల్ అధ్యక్షులు పొన్నాడ రుషి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అఖండ విజయం సాధించడం తథ్యమని, అందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని జిల్లా తెలిపారు. బడుగుబలహీన వర్గాల అభ్యున్నతి వైసీపీతోనే సాధ్యమని ఎస్సీలను అన్ని విధాలుగా అభివద్ధి చేసిన ఘనత సీఎం జగన్‌మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిలిశ్యామ్, జలగడుగుల శ్రీను, మెరక సూర్యనారాయణ, ప్రధాన కార్య దర్శులుగా నల్లపిల్లి భాను, జ్యోతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం ఊహిస్తే చర్యలు తప్పవు

- డ్వామా పీడీ చిట్టిరాజు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలంలో ప్రతి కుటుంబానికి మార్చి 31 నాటికి 100 రోజులు పని దినాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు జీవి చిట్టి రాజు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో కోటబొమ్మాళి, సంత బొమ్మాళి మండలాల క్షేత్ర సహాయకులు మరియు సాంకేతిక సహాయకులు. సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ రెండు మండలాల్లో వేతనదారుకు వంద రోజులు కనిపించడంలో వెనుకబాటు తనం ఉందని, ఈ నెల 31వ తేదీ లోగా ఆ వెనుకబాటు తనాన్ని సరి చేసుకుని ఈ రెండు మండలాలు శత శాతం వంద రోజులు పనికి కల్పించి ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. పనిలో వెనుకబాటుతనం అలసత్వం ఊహిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని అయిన హెచ్చరించారు. అలాగే ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది ఎన్నికల ప్రవర్తన నియమావళిని లోబడి విధులు నిర్వహించాలని సూచించారు. వేతనదారులకు సరాసరి వేతనం రోజుకు 258 రూపాయలకు తక్కువ లేకుండా రోజుకి ఆరు గంటల కాలం పాటు వేతన దారులు పనులు నిర్వహించే విధంగా చూడాలని సూచించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్లాంటేషన్ వర్కులు గుర్తించి పూర్తి చేయాలని అయినా సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిడి శైలజ, ఎంపీడీవో వై. పద్మజ, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి ఏపీఓలు. జి. హరిప్రసాద్, బి. వాసు నాయుడు, ఈసీలు టి. రాంబాబు, యు. ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ రెబల్ అభ్యర్థి గాంధీకి జన నిరాజనం

విశాలాంధ్ర - పొందూరు : ఆమదాలవలస నియోజకవర్గ అధికార పార్టీ టికెట్ను ఆశించి తీవ్ర భంగపడ్డా సువ్వారి గాంధీ వైసిపి రెబల్స్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎన్నికల ప్రచార రణరంగభేరి మ్రోగించారు. మండలంలో శ్రామిక,కార్మిక, జనవాడ రాపాక గ్రామంలో బుధవారం భారీ ఎత్తున ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. సువ్వారి గాంధీ సతీమణి మాజీ ఎంపీపీ సువారి దివ్యతో కూడిన వందలాది అభిమానుల నడుమ ఇంటింటా ప్రచారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంటా సువ్వారి దంపతులకు ఘన స్వాగతం పలికారు.అభిమానులు,యువకులు ఇండిపెండెంట్ జండాలను, వాల్ పోస్టులను చేతభూని జై సువారి,జై జై గాంధీ అంటూ బిగ్గర నినాదాలు చేశారు. గ్రామంలో వాడవాడలా మహిళలు, పెద్దలు మంగళ హారతులతో నుదుట విర తిలకం దుద్ది ఆశీర్వదించారు. పురవీధుల్లో గాంధీ అభిమానులు కుటుంబ వారసత్వాన్ని ఓడించండి- ఓడించండి, మామ అల్లుళ్ళ- నక్కజిత్తుల రాజకీయం మనకో ద్దు -మనకొద్దూ, నీతి నిజాయితీ రాజకీయ నేత గాంధీనే గెలిపించండి- గెలిపించండి, సువారి చూపు- గ్రామాభివృద్ధి వైపు, పేదల పాలన కావాలంటే గాంధీనే- గెలిపించండి గెలిపించండని పురవీధుల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటా ప్రచారంలో భాగంగా అవ్వ తాతలకు నేటి కుటుంబ రాజకీయాలు ఓట్లతో వ్యాపారం చేస్తున్న అభ్యర్థులను నమ్మవద్దని, అవకాశవాదాన్ని ఈ ఎన్నికలతో అంతం చేయండిని, స్వార్థ రాజకీయాలకు సమాధి కట్టి మీ పవిత్రమైన ఆశీర్వాదాలు అందించి మలుపు తిరిగే రాజకీయ చైతన్యాన్ని కల్పించాలని కోరారు. నీ బిడ్డగా ఆశీర్వదించండి మీ వెంటే నేనుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతాడ శివకుమార్,వండాన అప్పన్న, గజాల సూర్యారావు,మాజీ సర్పంచ్ జగన్నాథరావు, పొందూరు మాజీ సర్పంచ్ ప్రతినిధి మాజీ ఎంపీటీసీ కోరుకుండ సాయికుమార్, గంగిరెడ్ల శివకుమార్, హరినాథ్, యాక్స్ రామారావు, గౌరవరపు శ్రీనివాసరావు, బేతా రవికుమార్ లతో కూడిన సుమారు 800 మంది అభిమానులు పాల్గొన్నారు.

ప్రచారం ప్రారంభించిన బగ్గు

పూలవర్షం కురిపించన కార్యకర్తలు

విశాలాంధ్ర - పోలాకి : ఎంతో ఉత్సాహం ఆసక్తితో ప్రారంభించిన ఎన్నికల ప్రచారం పూల వర్షంతో సాగింది. బుధవారం నర సన్నపేట టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి ప్రారంభించిన ఎన్నికల ప్రచారం ఉత్సాహంతో మండలంలో సాగింది. అభ్యర్థి స్వగ్రామం మబగాం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. కార్యకర్తల ఉత్సాహం కొరింతలతో సాగిన ప్రచారం తలసముద్రం చేరుకుంది. అనంతరం గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ వేణుగోపాల స్వామి స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్య క్రమంలో 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడంతో పార్టీ కండువా వేసి ఆహ్వానం పలికారు. అనంతరం అభ్యర్థి బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ ఇంత దురదృష్టవంత పాలన దేశం లో ఎక్కడ చూడలేదని విరుసుకుపడ్డారు. ఈ సైకో పాలనను తరిమికొట్టాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. అనంతరం కొల్లివలసలో ప్రచారం చేసారు. ఉమ్మడి పార్టీ అభ్యర్థి గెలుపుకు భారీ మెజార్టీ కోసం సహకరించాలని కోరారు. కార్య క్రమంలో మంగళహరతులతో జరిగిన కార్య క్రమంకు ఆయా గ్రామాలు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలోటీడీపీ మండల నాయకులు మిరియా పల్లి వెంకటప్పల నాయుడు బైరి భాస్కర్ రావు, రోనాంకి కృష్ణం నాయుడు ప్రగడ ఆనంద రావు మాజీ సర్పంచ్ ప్రగడ సూరిబాబు జనసేన పార్టీ నాయకులు ఇంచార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ శ్రీరామ్మూర్తి దండసి వరది వరలక్ష్మి బీజేపీ నాయకులు, కారుకోల రామారావు కిల్లి లక్ష్మణ్ యండ శ్రీనివాస్ మరియు టీడీపీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు మహిళ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించిన మెడికవర్ వైద్యులు : పాల్గొన్న సీఐ అవతారం

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు ట్రామా అవేర్నెస్ పై ఒక అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ అవతారం హాజరై మాట్లాడుతూ ట్రామా అవేర్నెస్ యొక్క ప్రాముఖ్యతపై లోతైన సందేశాన్ని అందించారు. సాధారణంగా, గాయం అనేది కాలిన గాయాలు, పడిపోవడం, రోడ్డు ప్రమాదాలు, ప్రకృతి వైప రీత్యాలు మొదలైన వివిధ మూలాల ద్వారా శరీరానికి కలిగే శారీరక గాయం అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా గాయానికి ప్రధాన కారణం రోడ్డు ప్రమాదాలు. ప్రమాదాల సమయంలో ప్రాణాలను రక్షించడం మరియు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణనష్టాన్ని ఎలా రక్షించుకోవాలనే దానిపై అవగాహనా కలిగించడం దీని ప్రధాన ఉద్దేశ్యమన్నారు. భారతదేశంలో రోడ్డు ప్రమాదాల్లో మరణించేవారి సంఖ్య పెరుగుతోందని గణాంకాలు చెబుతున్నాయని, మితిమీరిన వేగం, హెల్మెట్ లేకపోవడం వంటి పలు కారణాలతో చాలా మంది రోడ్డు ప్రమాదాల్లో అర్ధాంతరంగా ప్రాణాలు వదులుతున్నారని అన్నారు. సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్. మురలీధర్ రావు మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించే దిశగా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు భద్రతకు సంబంధించిన సూచనలు, జాగ్రత్తలు చెబుతూ వాహనదారుల్లో అవగాహన కల్పిస్తు న్నారన్నారని, అయినప్పటికీ రోడ్డు ప్రమాదాలు ఏమాత్రం తగ్గడం లేదన్నారు. అందుకు కారణాలు మితిమీరిన వేగం, త్రాగి నడపడం, ముందు వాహనాన్ని అధిగమించేందుకు వేగంగా వెళ్లడం, నిద్ర వస్తున్నా వాహనాలను నడపడం, సిగ్నల్స్ పాటించకపోవడం వల్ల ముఖ్యంగా రోడ్ ప్రమాదాలు జరుగుతాయన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు సరైన సమయంలో స్పందించడం మరియు వారిని ఎంత త్వరగా హాస్పిటల్స్ కి చేర్చగలిగితే మనం ప్రాణనష్టం మరియు ఇతర పరిస్థితుల నుంచి కాపాడినవాళ్ళం అవుతా మన్నారు. ఈ సందర్భంగా సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్. అన్నెపు శివ ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో సగటున ప్రతిరోజూ 1000 పైగా రోడ్డు ప్రమా దాలు, 400 పైగా మరణాలు నమోదవుతున్నాయన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ హెచ్ఎ) ప్రకారం, ప్రతి సంవత్సరం 50 లక్షల మందికి పైగా గాయం కారణంగా మరణిస్తున్నారు. ఇది ప్రతి ఆరు సెకన్లకు ఒక మరణం మరియు ప్రపంచవ్యాప్తంగా మొత్తం మరణాలలో 9 శాతానికి సమానం. ఏటా భారతదేశంలో 10 లక్షల మంది గాయాల కారణంగా చనిపోతారని, మరో 2 కోట్ల మంది ఆసుపత్రుల్లో చేరుతారని అంచనా అన్నారు. ఈ కార్యక్రమానికి మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ డాక్టర్. సి. హెచ్. సాగరిక, ఎమర్జెన్సీ మెడికల్ హెడ్ డాక్టర్. బాల సూర్య ప్రకాష్ మరియు హాస్పిటల్ సిబంది పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి వజ్రాయుధం ఓటు హక్కు

సోషల్ మొబిలైజర్ సీహెచ్ మల్లేశ్వరరావు, ఏపీఎం గోవింద్

విశాలాంధ్ర - కవిటి : ప్రజాస్వామ్యానికి వజ్రాయుధం ఓటు హక్కుని ఓటు హక్కు పవిత్రమైనది. పరిపాలనా విధానానికి ఆయుధం లాంటిదని సోషల్ మొబిలైజర్ సిహెచ్ మల్లేశ్వరరావు, ఏపిఎం గోవింద్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళా సంఘ సభ్యులతో ఓటర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు అవగాహనపై ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు ప్రపంచంలో పెద్ద ప్రజా స్వామ్యానికి దిక్సూచిఅని ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రథమ కర్తవ్యం అని అన్నారు. ఓటు విలువ గురించి, ప్రయోజనం గురించి ఓటర్లకు తెలియజేస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మూడు రోడ్ల కోడలిలో మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ అకౌంటెంట్ పూడి సుహాసిని, ఆపరేటర్ గొనప కుసుమ, సీసీలు, వివోఏ లు, సిబ్బంది,మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శిథిలమైన వంతెన



విశాలాంధ్ర - జలుమూరు : వంశధార ఎడమ ప్రధాన కాలువ బైదిలా పురం వద్ద రెండేళ్ల క్రితం శిథిల మైన వంతెన ఎందరో నేతలు చూసి హామీలు ఇచ్చారే తప్పా నేటికీ నిర్మాణం చేపట్టకపోవడం ఆ ప్రాంత ప్రజలు పలు విమర్శలు వినిపిస్తున్నారు. నాలుగు దశాబ్దాల క్రితం కాలువ నిర్మాణాలు జరిగినప్పుడు ఈ వంతెన నిర్మాణం చేశారు. ఈ వంతెన వలన ఇటు పుణ్యక్షేత్రం శ్రీముఖలింగం మరి వలస బైదిలాపురం గిరిజన మాకి వలస జమిని వలస గ్రామాలకు ఎంతో ఉపయోగపడేదని ఈ వంతెన శిథిలావస్థకు చేరి నేలమట్టం అవడంతో ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం అధికార పక్షాన వైఎస్ఆర్సిపి నేతలు దీనిని పరిశీలించి వంతెన నిర్మాణ ఏర్పాట్లు చేస్తామని, హామీలు ఇవ్వడం జరిగింది ఎన్నికలు మరో ఎన్నికలు మరో రెండు నెలల్లో జరుగుతున్నా దీని నిర్మించకపోవడంపై ఈ ప్రాంత ప్రజలు అనేక విమర్శలు చేస్తున్నారు.

ఆమదాలవలసలో పంచ ముఖి పోటీ..!

విశాలాంధ్ర - ఆమదాలవలస : జిల్లా రాజకీయాల్లో ఆమదాలవలస కు ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడ రాజకీయాలు విలక్షణంగా ఉంటాయి. ప్రధాన పార్టీ అభ్య ర్థులుగా వైసీపీ నుంచి తమ్మినేని సీతారాం, టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థిగా కూన రవికుమార్ పార్టీ టిక్కెట్లు పొంది ము మ్మర ప్రచారంలో ఉన్నారు. వైసీపీ నుంచి టికెట్ ఆశించిన సువ్వారి గాంధీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నారు. అలాగే టిడిపి పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా ఉండి ప్రత్యేక కారణాల వలన ఆ పార్టీకి దూరంగా ఉండి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసేం దుకు సనపల సురేష్ కుమార్ సిద్ధమయ్యా రు. వీరి ఇరువురు కూడా బుధవారం నుంచి ప్రచారం మొదలు పెట్టనున్నారు. నియోజక వర్గంలో కాలింగ సామాజిక వర్గం తరువాత రెండవ స్థానంలో ఉన్న కాపు సామాజిక వర్గా నికి చెందిన లోలుగు వెంకట రాజశేఖర్ స్వ తంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాను అంటూ ఎప్పటికీ నియోజక వర్గం లోని కొన్ని గ్రామాల్లో ప్రచారం పూర్తి చేశారు. దీంతో నియోజకవర్గంలో ఇరువురు పార్టీ అభ్యర్థులు ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులతో పంచముఖ పోటీ నెలకొంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మొదట లో రెండు కుటుంబాల మధ్య ఉన్న రాజకీయ వర్గ పోరు రాను రాను ఒకే కుటుంబ పోరుగా మారింది. స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాల రావు పాలనలో ఏకపక్షంగా ఎన్నికల నిర్వ హించేవారు. వారి మాటే వేదంగా అప్పుడు ప్రజలు భావించేవారు. రాజకీయాల్లో మార్పు లు అనివార్యం కావడంతో తెలుగుదేశం పేరుతో ఎన్టీ రామారావు రాష్ట్రంలో పర్య టించి రాజకీయాల్లో పెను మార్పులు తె చ్చారు. 1983లో తెలుగుదేశం పార్టీ తరపున తమ్మినేని సీతారాం పోటీ చేసి బొడ్డేపల్లి కు టుంబ రాజకీయానికి కామ పెట్టారు. తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. మధ్య లో పైడి శ్రీరామ్మూర్తి చేతిలో వాటమపాలైన తమ్మినేని, శ్రీరామ్మూర్తి మరణానంతరం జరిగిన ఉప ఎన్నికలలో విజయం సాధిం చారు. ఉప ఎన్నికల్లో కూడా రాజకీయ ఉద్దండు డు అయినా రాజగోపాల్ రావు పై విజయం సాధించి తమ్మినేనికి తిరుగు లేదని మరొకసారి జెండా ఎగురవేశారు. నుంచి ఆ రెండు కుటుంబాల మధ్య రాజకీయ పోటీ ఉండేది. ప్రజారాజ్యం కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భావంతో తమ్మినేని సీతారాం ఆ పార్టీ తరపున పోటీలో నిలువుగా తెలుగుదేశం అభ్యర్థిగా కూన రవికుమార్ నియోజకవర్గ రాజకీయాల్లో ప్రవేశించారు. అప్పటినుంచి బావా బావమరిది అయిన రవికుమార్ సీతారాములు ఒకే కుటుంబ సభ్యులు అయినప్పటికీ రాజకీయ పోటీలో వర్గాలుగా విడిపోయారు. కుటుంబం కంటే రాజకీయం పైనే ఇరువురు పోటీ ఉండేది. రాష్ట్రం విభా జిత ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ ఉనికి కోల్పో వడంతో బావ బామ్మర్దుల మధ్య పోటీనే ఉండేది. 2014లో రవికుమార్ విజయం సాధించారు. 2019లో జగన్ ఫోబియా తో తమ్మినేని సీతారాం విజయాన్ని కైవసం చేసుకున్నారు. ఇప్పుడు పార్టీల మద్దతుతో వీరు మధ్య ప్రధాన పోటీ ఉన్నప్పటికీ ఇండిపెండెంట్ అభ్యర్థులుగా ముగ్గురు ఉండటం పోటీలు రసవత్తరంగా మారింది. ఐదుగురిలో నలుగురు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కాగా, కాపు సామా జిక వర్గానికి చెందిన వ్యక్తి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఈ సామాజిక వర్గం వారు కూడా ఇటీవల పలు సమావేశాలు నిర్వహించుకుని రాజశేఖర్ అభ్యర్థత్వాన్ని వారి సమావేశాల్లో ప్రకటించినట్లు తెలిసింది. దీంతో ఆయన ప్రచారాన్ని ఇప్పటికే కొన సాగిస్తున్నారు. వీరి మధ్య పోటీ ఏ విధంగా ఉన్నప్పటికీ రాజకీయ విశ్లేషణలో మాత్రం పంచముఖ పోటీ ఉంటుందని వాదన విని పిస్తుంది. నామినేషన్ లో పర్వం ముగిసేసరికి బరిలో ఎంతమంది ఉంటారు అనేది స్పష్టం అవుతుంది.

ఓటు హక్కు సమర్ధంగా వినియోగించాలి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ఎన్నికల్లో మహిళలదే కీలకపాత్ర అని, మహిళల ఓట్లే అధికంగా ఉంటున్నందున ప్రతీ ఒక్కరు తమ ఓటు వినియోగం పట్ల ఏ మాత్రం బెరుకు లేకుండా సమర్ధంగా వినియోగించుకోవాలని ఏ.పి.ఎం. ఎస్. ప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద మండలంలో వివిధ గ్రామాలకు చెందిన మహిళా సమాఖ్య ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ప్రతీ మహిళా సంఘం సమన్వయకర్తలు ఆయా గ్రామాల్లో తమ సంఘాల సభ్యులతో ఇతర మహిళలకు కూడా ఓటు హక్కు వినియోగం ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని కోరారు. నేడు స్మార్ట్‌ఫోన్‌లో వినియోగిస్తున్న వివిధ రకాల యాప్‌లకు తోడుగా ఎన్నికల సంఘానికి చెందిన సి-విజిల్ యాప్ కూడా ఉంచుకుని అక్రమాలపై ధైర్యంగా ఫిర్యాదులు చేయాలని సూచించారు.

టీడీపీ ప్రచార రధాలను ప్రారంభించిన అచ్చెన్నాయుడు, రామ్మోహన్‌నాయుడు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో టీడీపీ ఎన్నికల ప్రచార రధాలను బుధవారం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. టెక్కలి నియోజక వర్గంలో నందిగాం, సంతబొమ్మాళి, టెక్కలి, కోటబొమ్మాళి మండలాలకు చెందిన 8 ప్రచార రధాలను వీరు ప్రారంభించారు. అలాగే మండలం కన్నేవలస పంచాయతీ చుట్టుగుండం గ్రామానికి చెందిన పలువురు వైకాపా కార్యకర్తలు అచ్చెన్నాయుడు సమక్షంలో టిడిపిలో చేరారు. వీరికి ఆయన పార్టీ కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, బగాది శేషు, మండల పార్టీ నాయకులు కింజరాపు హరివరప్రసాద్, వెలమల కామేశ్వరరావు, విజయలక్ష్మి, తర్ర రామక్రిష్ణ, దేవాది సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పంచముఖి ఆంజనేయ విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : పట్టణంలో పాత బజారు వీధిలోని దక్షిణ కాళీ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ మారుతి జ్యోతి ర్విద్యాలయం వ్యవస్థాపకులు తెన్నేటి తేజేశ్వర శర్మ పర్యవేక్షణలో ప్రతిష్ఠ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. వర్షాన్ని లెక్క చేయకుండా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఈదుపురంలో : మండలంలో ఈదుపురం గ్రామంలో కొత్తగా నిర్మించిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని బుధవారం అశేష భక్త జనవాహిని సమక్షంలో వేదమంత్రోశ్చరణలో ప్రతిష్ఠించారు. ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్పీపి దక్కత డిల్లీరావు, జనసేన సమన్వయకర్త దాసరి రాజు, బోర ప్రసాద్, సాడి సహదేవ్, పురుషోత్తం తదితరులు ఎమ్మెల్యేతో పాటు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే తన అనుచరులతో కలిసి షిర్డిసాయిబాబా ఆలయ వార్షికోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

సరిహద్దుల్లో అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సమూన్

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన

నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సమూన్ బుధవారం ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతాలను పరిశీలించారు. పురుషోత్తపురం వద్ద ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి సిబ్బంది పనితీరును పర్యవేక్షించారు. అనుక్షణం ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వచ్చి పోయే వాహనాలన్నీ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని, కేదారిపురం ఎల్.సి గేటు వద్ద కూడా ప్రత్యేక తనిఖీ కేంద్రాన్ని నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. విధి నిర్వాహణలో అలసత్వాన్ని సహించేది లేదని స్పష్టం చేసారు. పోలీస్, రెవిన్యూ, మున్సిపల్, మోటర్ వాహనాలు తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేసి పక్కాగా వ్యవహరించడం ద్వారా ఎన్నికలను సమర్ధంగా నిర్వర్తించడంలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం పట్టణంలో పోలీస్ ఇన్‌స్పెక్టర్ టి. ఇమ్మాన్యుయల్ రాజు పర్యవేక్షణలో పట్టణ రూరల్ ఎస్సైలు సత్యన్నారాయణ, లక్ష్మణ్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బలగాలతో చేపట్టిన కవాతులో ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.సుదర్శన్ దొర, తహశిల్దార్ అప్పారావు, డిఎస్పీ నాగేశ్వర రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి వజ్రాయుధం ఓటు హక్కు

- సోషల్ మొబిలైజర్ సిహెచ్ మల్లేశ్వరరావు, ఏపిఎం గోవింద్

విశాలాంధ్ర - కవిటి : ప్రజాస్వామ్యానికి వజ్రాయుధం ఓటు హక్కుని ఓటు హక్కు పవిత్రమైనది. పరిపాలనా విధానానికి ఆయుధం లాంటిదని సోషల్ మొబిలైజర్ సిహెచ్ మల్లేశ్వరరావు,ఏపిఎం గోవింద్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళా సంఘ సభ్యులతో ఓటర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు అవగాహనపై ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్యానికి దిక్సూచిఅని ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రథమ కర్తవ్యం అని అన్నారు. ఓటు విలువ గురించి, ప్రయోజనం గురించి ఓటర్లకు తెలియజేస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మూడు రోడ్ల కోడలిలో మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ అకౌంటెంట్ పూడి సుహాసిని,ఆపరేటర్ గొనప కుసుమ,సీసీలు,వివోఏ లు, సిబ్బంది,మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి ప్రజల మద్దతు

విశాలాంధ్ర - జలుమూరు : మళ్లీ సీఎంగా జగన్, నరసన్నపేట ఎమ్మెల్యేగా ధర్మాన కృష్ణదాస్ విజయం సాధిస్తారని, దీనికి అన్ని వర్గాల ప్రజలు తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని ఎంపీపీ వాన గోపి అన్నారు. జలుమూరు మండలం కరవంజలో మేం సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం ఈ ఐదేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తున్నామన్నారు.

నిత్య పరీక్షలతోనే గ్లాకోమా వ్యాధికి అడ్డకట్టు

నేత్ర వైద్య నిపుణురాలు ప్రొఫెసర్ వీణా బెన్ స్వరూప్

విశాలాంధ్ర - ఎచ్చర్ల : ప్రజలను అంధత్వం వైపు తీసుకెళ్లే గ్లాకోమా వ్యాధి భారత్ లో, రోజు రోజుకూ వేగంగా విస్తరిస్తుందని గీతం వైద్య శాస్త్ర పరిశోధన సంస్థ(విశాఖ)కు చెందిన నేత్ర వైద్య అధ్యాపకురాలు ప్రొఫెసర్ పి.వీణా బెన్ స్వరూప్ అన్నారు. ఆసియాలో చైనా, భారత్ దేశ ప్రజలు అధికంగా ఈ వ్యాధి బారిన పడుతున్నారన్నారు. గ్లాకోమా నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా ఈ వ్యాధిపై డా.బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయలలో అవగాహన కార్యక్రమం బుధ వారం నిర్వహించారు. ముఖ్య వక్తగా హాజరైన ప్రొఫెసర్ వీణా బెన్ స్వరూప్, గ్లాకోమా రావడానికి కారణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలు వివరించారు. భారత్ లో ఏటా పన్నెండు మిలియన్ల ప్రజలు ఈ వ్యాధికు గురి అవు తున్నారన్నారు. 40 సంవత్సరాలు తర్వాత అధికంగా ఇవి బయిట పడతాయని, ప్రతి ఒక్కరు క్రమం తప్ప కుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మైనస్ పవర్ ఉన్నవారు ఖచ్చితంగా కంటి వైద్యుల సలహాలను పాటించవలసి ఉంటుందన్నారు. డా. బీఆర్ఏయూ వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్. రజని మాట్లాడుతూ మనిషి జీవన పయనంలో నేత్రాలు ఎంతో ముఖ్యమని, వాటిని పరిరక్షించుకొని ఆరోగ్యంగా ఉండవలసిన బాధ్యత మనందరిదని అభిప్రాయ పడ్డారు. వర్సిటీ రెక్టార్ ఆచార్య బి.అడ్డయ్య రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత, డా.కె స్వప్నవాహిని డా.ఎం.మధులత తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్లాకోమా క్యూఆర్ కోడ్ కు సంబంధించిన ప్రత్యేక స్టాంప్ పత్రాన్ని వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్. రజని ఆవిష్కరించారు.

పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని ప్రతీ పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని అన్నారు. బుధవారం కవిటి మండలంలోని పెద్దకర్రివానిపాలెం పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్వో సుదర్శన దొర, తహసీల్దార్ మర్రి లక్ష్మీ, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఈవోపీఆర్డి శివాజీ పాణిగ్రహి, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన చక్రధర స్వామి వారి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామి వారి ద్వితీయ సంవత్సర బ్రహ్మోత్సవాలు మంగళ వారం రాత్రి నుండి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సింహాచల ఆగమ పాఠశాల వేద పండి తులు ముప్పిరాల నారాయణమూర్తి శిష్య బృందం చే మంగళవారం రాత్రి విశ్వక్సేన పూజ, దీక్షాధారణ, యాగశాల ప్రవేశం అంకురార్పణ కార్యక్రమాలతో ఘనంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. బుధ వారం ఉత్సవాల ధ్వజారోహణ కార్యక్రమం, ఎదుర్కోలు, స్వామివారి కళ్యాణం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పొందల కృష్ణారావు, పివీఎస్ రాంబాబు, పొందల విజయ్ కృష్ణ తోపాటు గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్‌గా ఉదయలక్ష్మి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - పొందూరు : పొందూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా సీహెచ్ ఉదయలక్ష్మి బుధవారం భాద్యతలు స్వీకరించారు. ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కెమిస్ట్రీ అధ్యాపకురాలిగా పనిచేసిన ఉదయ లక్ష్మి ప్రిన్సిపాల్‌గా పదోన్నతిపై పొందూరు ప్రభుత్వ డిగ్రీ కళా శాలకు బదిలీపై వచ్చారు. గతంలో ప్రిన్సిపాల్‌గా పని చేసిన డి.రాము బదిలీ అయ్యారు. ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన ఉదయలక్ష్మి సిబ్బందితో సమావేశం నిర్వహించి కళాశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఎన్నికల పర్యవేక్షణా ధికారి బి.సుదర్శన్‌దొర తెలిపారు. బుధవారం స్థానిక రెవిన్యూ, పోలీస్, మోటర్ వాహనాలు, మున్సిపల్ తదితర శాఖల సిబ్బంది సమీక్ష నిర్వ హించారు. కంట్రోల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రశాంతంగా ఎన్నికల నిర్వాహణకు అన్ని వర్గాల వారి సహకారం అవసరమని, ఎన్నికల నియమావళి ఉల్లంఘన ఫిర్యాదులపై తక్షణం స్పందించాలని అధికారులను కోరారు.

మూడో రోజు ఏన్.ఎస్.ఎస్ సేవలు

విశాలాంధ్ర - కొత్తూరు : కొత్తూరు శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల ఏన్.ఎస్ యస్ సేవా విభాగం ఆధ్వర్యంలో మూడో రోజు గురండి , పాతపాడు గ్రామాల్లో అక్షరాస్యత ఆవశ్యకత గురించి వివరించారు విద్య వివేకా వంతున్ని చేస్తుంది ప్రతిఒక్కరూ చదువుకోవాలి అని పివో హరి ప్రసాద్, చిరంజీవలు అన్నారు ఎస్.విడీ కళాశాల ప్రిన్సిపాల్ గేదల కృష్ణారావు ఈ శిబిరాన్ని పర్యవేక్షణ చేశారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణలో భాగస్వాములు కావాలి

రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలాని సమూన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రతి ఒక్క రాజకీయ పార్టీ భాగస్వాములై, సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ ఆయా పార్టీల ప్రతినిధులకు సూచించారు. సాధారణ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల సన్నద్ధత పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో 38వ వారపు సమీక్ష కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను నిష్పక్షపాతంగా చేపట్టడం జరుగుతోందన్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు ఆన్లైన్లో వివిధ రకాల పర్మిషన్ల కొరకు “సువిధ” యాప్ ద్వారా ఎలా దరఖాస్తు చేసుకోవాలనే విషయంపై ఆయా పార్టీల ప్రతినిధులకు వివరించారు. జిల్లాలో ఎక్కడైనా అధికారులు కానీ, పార్టీల ప్రతినిధులు కానీ ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే సి.విజిల్ యాప్ ద్వారా, లేదా కమాండ్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1950 లేదా కాల్ సెంటర్ నెంబర్ : 18004256625 కు కాల్ చేసి తెలిపితే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి ఓటర్ల జాబితాలో తొలగింపులు, మార్పులు ఉండవని, వాటికోసం వచ్చే ధరఖాస్తులను పరిశీలించడం జరగదని చెప్పారు. జాబితాలో కొత్తగా పేర్లు చేర్చడానికి, ఒక చోట నుంచి మరో చోటకి ఓటు బదిలీకి మాత్రం అవకాశం ఉందని అన్నారు. 85 ఏళ్లు దాటిన వారు జిల్లాలో 11455 మంది, దివ్యాంగ ఓటర్లు 21486 మంది ఉన్నారని వీరు ఫారం 12డి సమర్పించడం ద్వారా ఇంటి నుంచే ఓటు వేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఇది తప్పనిసరి కాదని పోలింగ్ కేంద్రానికి వచ్చి కూడా వారు ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి ఎం గణపతి రావు, రౌతు శంకరరావు (వైసీపీ), పి.ఎం.జె బాబు (టిడిపి), సురేష్ సింగ్ (బీజేపీ), డి.గోవిందరావు (సిపిఎం), లాస సోమేశ్వరరావు (బి.ఎస్.పి) తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.